# 6

# "హృదయములో" వసంతకాలపు శుభ్రత

## (మత్తయి 5:8)

మనమిప్పుడు ఆరవ ధన్యతకు వచ్చాము. "హృదయ శుద్ధిగలవారు ధన్యులు వారు దేవుని చూచెదరు" (మత్తయి 5:8) "పరిశుద్ధ లేఖనాలలో పలుకబడిన గొప్ప మాటలలో ఒక మాటగా" ఈ ధన్యత పిలువబడుతుంది.[1] పరిశుద్ధ గ్రంథంలోని సవాలుకర వ్యాఖ్యాలలో ఇది కూడా ఒకటి. ఈ పాఠములను సిద్ధపరుస్తుండగా, ఒక్కొక్క ధన్యతను ధ్యానిస్తుండగా, ప్రతి దాని విషయములో నేనెలా ఉన్నానో, అలాగే ఇంకా ఎలా ఉండాలి అన్న విషయాన్ని నేను గమనిస్తూ వచ్చాను. అయితే "హృదయ శుద్ధిగలవారు ధన్యులు ..." అన్న ధన్యత గుచ్చుకున్నట్లు మరే ధన్యత నన్ను తాకలేదు. నా హృదయంలోని చేదు విషయాలు అంతర పోరటం చేశాయి. ఈ ధన్యతను ధ్యానిస్తూండగా, మీరు కూడ మీ మెకాళ్ళ మీద నిల్చుని పశ్చాత్తాపపడతారని అనుకుంటున్నాను.

### "హృదయ శుద్ధిగలవారు ధన్యులు ..."

**"హృదయం" ఎంత ప్రాముఖ్యమైనది?**

మత్తయి 5:8లో క్రైస్తవ్యం యొక్క సారమును మనం చూస్తాము. హృదయం యొక్క మొదటి మతము క్రైస్తవ్యం అని చెప్పబడింది. సంపూర్ణ హృదయముతో మనం దేవుని ప్రేమించాలని ప్రభువు చెప్పారు (మత్తయి 22:37). మన క్షమాపణ హృదయం పూర్వకమైనదైయుండాలి (18:35). "యోగ్యమైన మంచి మనస్సుతో" మనం వాక్యమును వినాలి (లూకా 8:15). "మీరు పాపమునకు దాసులైయుంటిరిగాని యే ఉపదేశ క్రమమునకు మీరు అప్పగింపబడితిరో దానికి *హృదయపూర్వకంగా* లోబడినవారై, పాపమునుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి" (రోమీయులకు 6:17) అని పౌలు వ్రాస్తున్నాడు. "హృదయ పూర్వకమైన" మతము యొక్క ప్రాముఖ్యత నొక్కి చెప్పబడదు. "మనుష్యులు లక్ష్యపెట్టు వాటిని యెహోవా లక్ష్యపెట్టడు ... మనుష్యులు పై రూపమును లక్ష్యపెట్టుదురుగాని, యెహోవా హృదయమును లక్ష్యపెట్టును" అని దేవుడు సమూయేలుతో అన్నాడు (1 సమూయేలు 16:7; చూడు సామెతలు 21:2). "నీ హృదయములలో నుండి జీవధారలు బయలుదేరును. కాబట్టి అన్నిటికంటే ముఖ్యముగా నీ హృదయమును భద్రతముగా కాపాడుకొనుము" (సామెతలు 4:23) అని సొలొమోను వ్రాస్తున్నాడు.

హృదయశుద్ధతను గురించి ప్రభువు చెప్తునప్పుడు ఆయన సత్య మతమును అప్పటికి అవలంబించబడుతుండే యూదా మతముతో పోల్చుతూ చెప్తున్నారన్ని అనేక మంది రచయితలు భావిస్తున్నారు. పరిసయ్యులు బాహ్యరూప సంప్రదాయాలు శుద్ధాచారములకు ప్రాముఖ్యతను యిస్తారు గాని, హృదయం శుద్ధతను మాత్రం నిర్లక్ష్యం చేస్తారు. వీరిని గురించి ప్రభువు, "వేషధారులారా, ఈ ప్రజలు, తమ పెదవులతో నన్ను ఘనపరచుదురు

గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది ... అని యెషయా మిమ్మును గూర్చి ప్రవచించిన మాట సరియే" అని అన్నారు (మత్తయి 15:7, 8; చూడు యెషయా 29:13). వారిని గురించే మరల ప్రభువు యిలా అన్నారు,

> అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు పుదీనాలోను, సోపులోను, జిలకర్రలోను పదవ వంతు చెల్లించి, ధర్మశాస్త్రములో ప్రధానమైన విషయములను అనగా న్యాయమును, కనికరమును, విశ్వాసమును విడిచి పెట్టితిరి; ...
>
> అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా మీరు సున్నముకొట్టిన సమాధులను పోలియున్నారు. అవి వెలుపల శృంగారముగా అగపడును గాని లోపల చచ్చినవారి యెముకలతోను సమస్త కల్మషముతోను నిండియున్నవి. అలాగే మీరు వెలుపల మనుష్యులకు నీతిమంతులుగా నగపడుచున్నారు గాని, లోపల వేషధారణతోను అక్రమములతోను నిండియున్నారు (మత్తయి 23:25-28).

బాహ్యరూపమునకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చి హృదయమును నిర్లక్ష్యం చేయు విషయంలో పరిసయ్యులు మాత్రమే అపరాధులు అని మనం భావించనక్కరలేదు. క్రీస్తు శరీరంలో సభ్యులముగా మనము కూడ హృదయములను నిర్లక్ష్యపెట్టి బాహ్యరూపమునకు ప్రాధాన్యతనిచ్చిన వారముగా ఉండవచ్చు. బాహ్యరూపము ఎంత ప్రాముఖ్యమో, బాహ్య వ్యక్తీకరణెంత ముఖ్యమో, ఆ వ్యక్తీకరణ హృదయము నుండి కాకపోయినట్టయితే అది అంతే శూన్యమైనది, అప్రధానమైనది.

## "హృదయము" అంటే ఏమిటి?

ఏది శుద్ధముగా ఉండాలన్న విషయాన్ని మనం పరిశీలించుదాము. "హృదయము" అంటే ఏమిటి? మత్తయి 5:8లోను హృదయం అనే పదం*kardia* అనే పదంనుండి వచ్చింది. దీనినుండే మనం "గుండె" (cardiac) అనే పదాన్ని వాడుతున్నాం, దీనికి "హృదయం నుండిలేదా హృదయం దగ్గర"[2] అని అర్థం. గుండె శరీరంలో ముఖ్యమైన అవయము (లేవీకాండము 17:11ను చూడు). "ఇది మానవుని మానసిక నైతిక క్రియలను అలాగే బుద్ధి, మరియు జ్ఞానములను చూచించే పదం."[3]

మన భావములకు కేంద్రముగా హృదయమును మనం పేర్కొంటాము. మన హృదయతో దేవుని ప్రేమిస్తాము (లూకా 10:27), మనం ఒకరినొకరము హృదయపూర్వకంగా ప్రేమించాలి (1 పేతురు 1:22). ఏదేమైనా బైబిల్లో హృదయ అనే పదం భావములకు అతీతముగా వాడబడింది. ఈ పదము కొన్ని సార్లు వివేక జ్ఞానమును సూచించుటకు వాడబడింది. హృదయములో *దురాలోచనలు* చేయుచున్న వారి గురించి ప్రభువు మాట్లాడారు (మత్తయి 9:4). ఇక్కడకూడ 'హృదయం' నిర్ణయం తీసుకునే అవయవం, చిత్త కేంద్రముగా దాని సంబంధముగా వాడబడింది. "హృదయము యొక్క తలంపులను ఆలోచనలను' గురించి హెబ్రీయులకు 4:12 సూచిస్తుంది. బైబిలులో చెప్పబడిన "హృదయంను" మానవుని భావములు, చిత్తము, ఆలోచనలు, ఉద్దేశములుకు కేంద్రముగా చెప్పవచ్చు. మన వాక్య భాగంలో హృదయం అనేది ఒక వ్యక్తి అంతరంగములోనున్న సమస్తముగా చెప్పబడింది. మానవుని కేంద్రం. ఇది మానవుని వ్యక్తిత్వానికి మూలము.

**"శుద్ధత" అంటే ఏమిటి?**

మనం వ్యక్తిత్వంలో శుద్ధముగా ఉండాలని ప్రభువు చెప్తున్నారు. "శుద్ధత" అనే పదం *katharos* అనే పదంనుండి వచ్చింది. *కథోరస్* అనే పదం మనకు క్రొత్త నిబంధనలో[4] ఇరవై ఏడుసార్లు కనబడుతుంది. "శుద్ధత" అనే "స్వచ్ఛత" అనే అర్థములో ఇది వాడబడింది.[5] సాధారణంగా ఇది శారీరక లేదా ఆచార శుద్ధతను సూచిస్తుంది (మత్తయి 23:25ను చూడు), కాని ప్రభువు మనసులో అంతరంగ శుద్ధత ఉంది. *కథారస్* అనే పదంలో మూడు సమానార్థ పద అంశములు ఉన్నాయి. అందులో రెండిని ఇంతకు ముందే ప్రస్తావించాము.[6]

(1) "శుభ్రత" (cleanness). మురికి అయిన బట్టలను శుభ్రముగా ఉతకడం అనే అర్థములో *కథోరస్* వాడబడింది. శుద్ధమైన హృదయం శుభ్రత గల హృదయం. హెబ్రీ గ్రంథ కర్త ఇలా ["పరిశుద్ధత"; KJV] వ్రాస్తున్నాడు – "అందరితో సమాధానము పరిశుద్ధతయు కలిగియుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధత లేకుండా ఎవడును ప్రభువును చూడడు" (హెబ్రీయులకు 12:14).

(2) "శుద్ధత" (purity). పొట్టు ఎగిరిపోవునట్లుగా ధాన్యమును చెరుగుట అను అర్థములో కథోరస్ వాడబడింది. శుద్ధ హృదయాలు కల్మషమునుండి కడిగివేయబడతాయి. "నేను పవిత్రుడుగనట్లు ... నా పాపము పరిహరింపుము ['శుద్ధిచేయి'; KJV]... నీవు నన్ను కడుగుము" (కీర్తనలు 5:7) అని దావీదు ప్రార్థిస్తున్నాడు. కథోరస్ శుభ్రత మరియు శుద్ధత అన్న రెండు అంశాలున్నాయి. అలాగే మరో అంశం కూడ ఉంది.

(3) "విశేషత్వం" (singleness). స్వచ్ఛమైన పాలు అంటే, ఏ నీరు కలుపని పాలు. స్వచ్ఛమైన బంగారం అంటే కల్తీలేని బంగారం. శుద్ధ హృదయం అంటే ఏ ఇతర ఉద్దేశములు, ఆలోచనలు కలుపని హృదయం. ఇతర ఉద్దేశములు చెడిన హృదయాలకు బైబిలు ప్రత్యేక పదాలను ఉపయోగించింది. "కపట హృదయం." "ద్విమనస్సు" అని పిలుస్తుంది. మోసపూరిత హృదయం గలవారిని గురించి కీర్తనలు గ్రంథం తెలియజేస్తుంది (కీర్తనలు 12:2). ద్విమనస్కులు గురించి యాకోబు వ్రాస్తున్నాడు (యాకోబు 4:8). నీ నామమునకు భయపడునట్లు నా హృదయమునకు *ఏక* దృష్టి కలుగుజేయుము (కీర్తనలు 86:11; నొక్కి చెప్పింది నాది) అని దావీదు ప్రార్థిస్తున్నాడు.

*"శుద్ధత"* మరియు "శుభ్రత" హృదయపు పరీక్షలో నేను మంచి ఉన్నత మార్కులు పొందలేను. మన హృదయం నుండి అశుద్ధ ఆలోచనలను దూరం చేయడం కష్టమే. అయితే నిజముగా నేను ఏకత్వపు పరీక్షలో ఓడిపోయాను. ఎందుకంటే, ఈ పరీక్ష నా ప్రాధాన్యతలకు, ఉద్దేశములకు సంబంధించినది. విలియం బారెక్లే ఈ విధముగా వ్రాస్తున్నాడు. "ఒకరి ఉద్దేశములను పరీక్షించడం మనకు భయాన్ని, అవమానాన్ని కలుగజేస్తుంది. ఎందుకంటే, మనస్సులోని కొన్ని విషయాలు మాత్రమే ఎందులోను కలువకుండా ఉంటాయి"[7] కల్తీచెందని ఉద్దేశాల విషయంలో మిమ్ములను మీరు పరీక్షించుకోవాలను కుంటున్నారా? అయితే ఈ ప్రశ్నలను వేసుకోండి. "దేవుని కొరకు పని చేస్తున్నాగాని నాకు గుర్తింపు రాకపోతే?"; "నాకు రావలసిన ఘనత వేరొకరికి కలిగితే?"; "నేను మంచి చేద్దామనుకున్నా గాని నన్ను ఇతరులు విమర్శిస్తుంటే?" ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు మనం విడిచిపెట్టుటకు శోధింపబడ్డామా?

ఉండవలసినంత శుద్ధముగా మన హృదయాలు ఉండడంలేదని మనలో అనేకమంది

ఒప్పుకుంటారు. బహుశ మనకు "వసంతకాలపు శుభ్రత" అవసరమనుకుంటున్నాను. చలికాలపు చివరిలో, వసంతకాలము ఆరంభమైనప్పుడు అందరు తమ తలుపులను పూర్తిగా తెరుస్తారు. దుప్పటి, రగ్గులను బయటికి తీసుకొచ్చి దులుపుతారు. పరుపులు దిండ్లను బయట ఎండలో పెడతారు. ఇల్లంతటిని బూజులు దులిపి శుభ్రపరుస్తారు. అంగుళం శుభ్రపరుస్తారు. మన హృదయాలకు అటువంటి లోతైన శుభ్రత కావాలి.

ఈ స్థితికి చేరుకున్న తరువాత, మరలా ఒక్కసారి ఇదివరకు ధన్యతలలో కనబడే లక్షణాలతో ఆరంభించుదాము. మన ఆత్మీయ అవసరతను మనం గ్రహింస్తే (మొదటి ధన్యత), ఆ ధీనత్వమును బట్టి మనం దుఃఖిస్తాము (రెండవ ధన్యత), అది మనలో సాత్విక హృదయమును, లోబడే ఆత్మను (మూడవ ధన్యత) కలిగిస్తుంది. మనం దేవునితో సరిగాయుండుటకు ఆకలి కలిగియుంటాము (నాల్గవ ధన్యత). ఇది మనలను కనికరము కలిగియుండుటకు (ఐదవ ధన్యత) అలాగే "శుద్ధ హృదయం" (ఆరవ ధన్యత) కలిగియుండుటకు సహకరిస్తుంది. దీని మరిన్ని సూచనలు చేయాలనుకున్నాను. ఇతర ధన్యతల వలె దేవుడు మాత్రమే చేయగల కొన్ని క్రియలున్నాయి, అలాగే మనం చేయవలసినవి కూడా ఉన్నాయి.

మనం ఏం చేయగలమన్న దానితో ప్రారంభిద్దాము. ఇంతకుముందు చెప్పినట్లు "నీ హృదయములో నుండి జీవధారలు బయలుదేరెను. కాబట్టి అన్నింటికంటే ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము" (సామెతలు 4:23) అని సొలొమోను వ్రాస్తున్నాడు. "మీ హృదయములను పరిశుద్ధ పర్చుకొనుడి" (యాకోబు 4:8) అని యాకోబు తన పాఠకులకు వ్రాస్తున్నాడు. దేవునికి ఆమోదయోగ్యమైన హృదయములను పరిశుద్ధ పర్చుకోవడానికి *మీరు నేను* ఏం చేయాలి? మొదటిగా మన అవసరతను గుర్తించి, మన హృదయములను సాధ్యమైనంత పరిశుద్ధముగా ఉంచుకొనుటకు ప్రయత్నించాలి.

తరువాతదిగా, మన మనస్సులను దేవుని వాక్యముతో నింపుకోవాలి. "యౌవనస్థులు దేనిచేత తన నడతను శుద్ధిపర్చుకొందురు? నీ వాక్యమును బట్టియే దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా?" (కీర్తనలు 119:9) అని కీర్తనాకారుడు వ్రాస్తున్నాడు. "నేను మీతో చెప్పిన మాటను బట్టిమీరిప్పుడు పవిత్రులైయున్నారు" (యోహాను 15:3) అని ప్రభువు శిష్యులతో అన్నారు. మనం వాక్యాన్ని చదవాలి, అధ్యయనం చేయాలి, ధ్యానించాలి. దానికి లోబడాలి. "మీరు సత్యమునకు విధేయులగుట చేత మీ మనస్సులను పవిత్రపరచుకొనుడి" (1 పేతురు 1:22సి) అని పేతురు వ్రాస్తున్నాడు.

మన హృదయములను వాక్యముతో నింపుకొనుట మాత్రమే గాక మంచి ఆలోచన చేత మన హృదయములను నింపుకోవాలి. మనం ఏం చూస్తున్నామో, ఏమి వింటున్నామన్న విషయంలో జాగ్రత్తపడాలి.[8] "ఏవి పవిత్రమైనవో ... వాటి మీద ధ్యానముంచుకోనుడి" (ఫిలిప్పీయులకు 4:8) అని పౌలు వ్రాస్తున్నాడు. దురాలోచన తమ హృయములోనికి రాకుండెవరూ అడ్డుకోలేరు కానీ, మనం వాటిమీదనే ధ్యాసపెట్టకుండా జాగ్రత్తపడాలి. "మీ తలమీద ఒక పక్షిని ఎగరకుండా మీరు చేయలేరు గాని అది మీ తలమీద గూడు పెట్టకుండా జాగ్రత్తపడగలరు" అని ఒకరు అన్నారు.

ఇవన్నీ మనకు ఉపకరిస్తాయి. కానీ మనం చేయగలిగినదంతా మనం చేసిన తరువాత మన హృదయాలు ఉండవలసినంత శుద్ధముగా లేవని ఒప్పుకోవాలి. "హృదయము

అన్నింటికంటే మోసకరమైనది. అది ఘోరమైన వ్యాధి కలది" (యిర్మీయా 17:9ఎ) అని ప్రవక్త యిర్మీయా వ్రాస్తున్నాడు. చివరకు మనలను మనం దేవుని దయకు అప్పగించుకుని, "దేవా, నాయందు శుద్ధహృదయము కలుగజేయుము" అని మనం ప్రార్థించాలి (కీర్తనలు 51:10ఎ). చెరలో నున్న ఇశ్రాయేలీయులను బలపరుస్తూ యెహెజ్కేలు దేవుని వాగ్దానాన్ని వారికి గుర్తు చేస్తున్నాడు: "నూతన హృదయము మీకిచ్చెదను నూతన స్వభావము మీకు కలుగజేసెదను" (యెహెజ్కేలు 36:26ఎ). మనం యేసునందు నమ్మికయుంచి దేవుని అవసరతను గుర్తించినట్టయితే విశ్వాసము చేతనే దేవుడు మన హృదయములను శుద్ధి చేస్తాడు (అపొస్తలుల కార్యములు 15:9 చూడు).

## "... వారు దేవుని చూచెదరు."

"హృదయ శుద్ధిగలవారు ధన్యులు [సంతోషించెడివారు] ..." హృదయ శుద్ధతకు సంతోషమునకు సంబంధం ఏమిటి? మన హృయయములోనుండి కళ్లు అసూయ తుడిచివేయబడితే, మనం తృప్తిగా ఉండగలం మన హృదయమునుండి ద్వేష స్వభావమును తుడిచివేస్తే మనకు శత్రువులు ఎవరూ ఉండరు. James Hastings యిలా వ్రాస్తున్నాడు.

> హృయయములోనున్న స్వచ్ఛత అనేక వేల నొప్పులనుండి మనకు ఉపశమనం కలిగిస్తుంది. హృదయములోని పోరాటం అలజడి ... శపించు మనసాక్షి, గద్దింపులు, లోకపర గందరగోళములు ప్రాపంచిక అక్కరలు, వేదనలు, కోపం, అసూయ, ... ఆ సంతృప్తి వంటివాటిని ఇది పోగుడుతుంది.[9]

ప్రత్యేకించి మన వాక్యభాగంలో హృదయ శుద్ధతలో నున్న ధన్యత వారు దేవుని చూస్తారన్న వాగ్దానములో కలిపి చెప్పబడింది. ఇంతకంటే ఉత్సాహవంతమైన వాగ్దానం మరొకటి లేదు. ప్రాచీన ఆచారాల ప్రకారం, రాజు సముఖమునకు వచ్చి ఆయన ముఖ దర్శనం చేసుకోవడమంటే ఎంతో గొప్ప ఘనత.[10] వాక్యం ప్రకారం హృదయం శుద్ధముగా ఉన్నవారు మాత్రమే దేవుని చూడడానికి అర్హులు, "యెహోవా పర్వతమునకు ఎక్క దగినవాడెవడు? ఆయన పరిశుద్ధ స్థలములో నిలువదగిన వాడెవడు? వ్యర్థమైన దానియందు మనస్సు పెట్టకయు కపటముగా ప్రమాణము చేయకయు నిర్దోషమైన చేతులను శుద్ధమైన హృదయమును కలిగియుండువాడే" (కీర్తనలు 24:3, 4) అని దావీదు వ్రాస్తున్నాడు.

కనుదృష్టి పరముగా అందరికి ఒకే దృష్టి సామర్థ్యం ఉండదు. నా సహోదరుడు కాయ్‌కు గూక్లోమా ఉంది.[11] అది అతడి దృష్టిని దెబ్బ తీస్తుంది. అతడు అంత దృష్టి స్పష్టముగా చూడలేడు. యిది విచారకరమే గాని దురాలోచన వలన అశుద్ధ హృదయం కలిగి ఆత్మీయ దృష్టిని కోల్పోయిన వారితో పోల్చుకుంటే వారి స్థితి మరింత విచారకరం కేవలం శుద్ధ హృదయం గలవారే దేవుని చూడగలరు.

### ఈ లోకంలో దేవుని చూడడం

ఇదివరకలాగానే ఈ వాగ్దానం ఇక్కడ మరియు రాబోయే జీవితమునకు అన్వేయించబడియున్నది. ఆయన్ను ఇక్కడ, ఇప్పుడే చూడాలంటే, మనం శారీరక నేత్రాలతో అది సాధ్యం కాదు. ఆయన ఆత్మ గనుక (యోహాను 4:24) ఆయన అదృశ్యుడు

(కొలొస్సయులకు 1:15). "నీవు నా ముఖమును చూడ జాలవు. ఏ నరుడును నన్ను చూచి బ్రతుకడు" (నిర్గమాకాండము 33:20) అని దేవుడు మోషేతో అన్నాడు. "ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు" (యోహాను 1:18ఏ) అని ప్రభువు అన్నారు.

కానీ, మనం విశ్వాస నేత్రములలో దేవున్ని చూడగలం. హెబ్రీ గ్రంథకర్త ప్రాకారం, "విశ్వాసమనునది ... అదృశ్యమైనవి యున్న వనుటకు రుజువునైయున్నది" (హెబ్రీయులకు 11:1). అదే గ్రంథకర్త విశ్వాసమును బట్టి మోషే "అదృశ్యుడైన వానిని చూచునట్లు స్థిరబుద్ధి గలిగియున్నాడు" (27 వచనం) అని పేర్కొన్నాడు. "మేము దృశ్యమైన వాటిని చూడక అదృశ్యమైనవాటిని నిధానించి చూచుచున్నాము. ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు అదృశ్యమైనవి నిత్యములు" (2 కొరింథీయులకు 4:18) అని పౌలు వ్రాస్తున్నాడు.

- విశ్వాసము ద్వారా మనం ప్రకృతిని చూచి దేవుని చూస్తున్నాము (కీర్తనలు 19:1 చూడు).
- విశ్వాసము ద్వారా, దేవుడు చరిత్రలో తన ప్రణాళికను, ఉద్దేశములను స్వీకరిస్తున్నాడని చూస్తున్నాం.
- విశ్వాసము ద్వారా దేవుడు మన మీద ఆశీర్వాదాన్ని కుమ్మరిస్తున్నాడని, ప్రతి దినము పోషిస్తున్నాడని మన జీవితములను కుటుంబాలను ఆశీర్వాదిస్తున్నాడని, నూతన శిశువు ముఖములోని నవ్వును చూచి మనం దేవున్ని చూస్తున్నాము (యాకోబు 1:17నె చూడు) ...
- విశ్వాసము ద్వారా తన ప్రజల జీవితముల్లో మనం దేవున్ని చూస్తున్నాము.
- కష్టాలు శ్రమలు మన జీవితముల్లో వచ్చినప్పుడు ఆయన క్రియలను బట్టి మన జీవితాలలో మనమాయనను విశ్వాసము ద్వార చూస్తున్నాం (రోమీయులకు 8:28 చూడు.)
- అన్నింటికంటే ముఖ్యముగా, మనము యేసునకు సమీపస్థులమైయుండడం వలన విశ్వాసముతో మనమాయనను చూడగలం.

మన ఎదుట సిద్ధపరచబడియున్నదే మనం చూస్తాము. నిర్లక్ష్యం చేయబడిన ఒక పాత ఇంటిని నా కుమార్తె డెబ్బీ చూపినప్పుడు ఆ ఇంటి గోడల్లో బలం, సామర్థ్యం ఉడిగిపోలేదని, దానిని పునఃనిర్మిస్తే ఎలా ఉంటుందో అది ఆమె చూసింది. నేను అదే పాత ఇంటిని చూచినప్పుడు కేవలం పాడుబడిన ఇంటినే చూశాను. నేను చూడలేనిది డెబ్బీ చూచింది.[12] అలాగే అశుద్ధ హృదయం చూడలేనిది శుద్ధ హృదయులు మాత్రమే చూడగలరు. శుద్ధ హృదయం గలవారు మాత్రమే దేవున్ని చూడడానికి ఏర్పాటు చేయబడినవారు.

**రాబోయే జీవితములో దేవున్ని చూడడం**

ఒక విధముగా ఈ లోకములో ఉండగానే దేవున్ని శుద్ధ హృదయులు చేస్తారు గాని, రాబోయే జీవితంలో మత్తయి 5:8 యొక్క వాగ్దానం సంపూర్ణముగా నెరవేర్చబడుతుంది. యోహాను యిలా వ్రాస్తున్నాడు. "ప్రియులారా, ఇప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంకా ప్రత్యేకపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్టుగానే *ఆయనను చూతుము* గనుక ఆయనను పోలియుందుమని

ఎరుగుదము" (1 యోహాను 3:2; నొక్కి చెప్పింది నాది). పరలోకంలో రారాజు సన్నిధిలో మనం ప్రవేశించినప్పుడు, ఆయన ముఖాన్ని మనం చూస్తాము. ఆ పరలోక రాజ్యములో "ఇక మీదట శాపగ్రస్తమైన దేదియు దానిలో ఉండదు. దేవుని యొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు సింహాసనము దానిలో ఉండును. ఆయన దాసులు ఆయనను సేవించుచు *ఆయన ముఖ దర్శనము చేయుచుందురు*" (మత్తయి 22:3, 4; నొక్కి చెప్పింది నాది).

ఎంత అద్భుత వాగ్దానం! ఆ రోజు వచ్చినప్పుడు ఎవరి హృదయాలయితే క్రీస్తు రక్తము చేత శుద్ధి చేయబడియుంటాయో అవును, మనం కూడ, మన అసంపూర్ణత మరియు తప్పులవలన కూడ దేవుని చూస్తాం. ఆఖరకు పరదైసు పునరుద్ధరించబడుతుంది (ప్రకటన 2:7), మొదటి పరదైసులో ఆదాము హవ్వలు దేవునితో సహవాసము కలిగియున్న రీతిగా మనం ఆయనతో సహవాసం కలిగియుంటాము.

**ముగింపు**

"హృదయ శుద్ధిగలవారు ధన్యులు ..." ఉపదేశసారమేదనగా "... పవిత్ర హృదయము నుండియు ... కలుగు ప్రేమయే" (1 తిమోతి 1:5ఎ) అని పౌలు తిమోతితో చెప్తున్నాడు. హృదయంలో శుద్ధత కలిగియున్నవారు ధన్యులు ఎందుకంటే, వారు దేవున్ని చూస్తారు. ఈ జీవితములో మనం విశ్వాస నేత్రాముతో దేవున్ని చూస్తాము గాని, రాబోయే జీవితములో ఆయన్ను ముఖాముఖిగా చూస్తాము. ఈ లోకంలో శుద్ధ హృదయం గలవారు, తమ రాజును చూచుటకు ఆతురతతో వేచియున్నవారి వలెనే బయట గదిలో వేచియున్నారు!

మీరు శుద్ధ హృదయం కలిగియున్నారా? అశుద్ధ హృదయం, అనైతిక జీవితం గలవారు దేవున్ని చూడలేరన్న విషయాన్ని యోహాను స్పష్టం చేస్తున్నాడు. "పాపముచేయు వాడెవడును ఆయనను చూడనులేదు" (1 యోహాను 3:6; చూడు 3 యోహాను 11). నీవు యిప్పుడు నూతన జీవమును పొంది నడుచుకొనునట్లు ప్రేమపూర్వకమైన విధేయత ద్వారా నీవు దేవుని బిడ్డవైయ్యావా (రోమీయులకు 6:3-6, 17, 18)? బహుశ యిదివరకు దేవుడు మీ హృదయాన్ని శుద్ధిపర్చియుంటాడు. కానీ దేవున్ని గూర్చిన మీ దర్శనం ఇప్పుడు మసక బారిపోయిందా? అలా అయితే దేవునితో మిమ్ములను మీరు పునరుద్ధరించుకోవాడానికి ఇదే సమయం (చూడు గలతీయులకు 6:1). దేవున్ని చూడాలన్న మీ ఆశకు మా సహాయం అవసరమనుకుంటే దయచేసి మాకు తెలియజేయుడి.

---

సూచనలు

[1]D. Martyn Lloyd-Jones, *Studies in the Sermon on the Mount,* vol. 1 (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 106. [2]*The American Heritage Dictionary*, 4th ed. (2001), s.v. "cardiac." [3]W. E. *Vine, Merrill F. Unger, and William White, Jr., Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 297. [4]This count is based on Accordance®, © 2003, Oak Tree Software, Inc. [5]Robert Young *Young's Analytical Concordance to the Bible* (Peabody, Mass.: Hendrickson Publishers, n.d.), 785. [6]Parts of the following discussion are adapted from William Barclay, *The Gospel of Matthew*, vol. 1, The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1958), 101. [7]Ibid, 102. [8]మీరున్న ప్రాంతానికి తగినట్టు దీనిని అన్వయించండి. అమెరికాలో అయితే అసభ్య పుస్తకాలు, అసభ్య టి.వి. ప్రోగ్రాములు, సినిమాలు, చెడ్డ మాటలు

మాట్లాడే వారితో సాంగత్యం వంటి వాటిని చెప్పవచ్చు. [9]James Hastings; quoted in James M. Tolle, *The Beatitudes* (Fullerton, Calif.: Tolle Publications, 1966), 67. [10]Tolle, 64.

[11]Glaucoma అనేది కనుగుడ్డలతో కలిగే తీవ్రపోటువలన సంభవించే దృష్టిదోషం. కాయ్‌కు చిన్నతనంలో తగిలిన దెబ్బవలన ఇది వచ్చియుండవచ్చు. [12]నక్షత్రాలు వైపు చూడడమును మరో ఉదాహరణగా చెప్పవచ్చు. అంతరిక్ష పరిశోధకులు మరియు నావికులు నక్షత్రములను భిన్నముగా చూస్తారు కానీ మనం వాటి మిణుకు మిణుకునే చూస్తాము.